# మంగళహారతులు

1

రామచంద్రాయ జనక-రాజజామనోహరాయ
మామకాభీష్టదాయ-మహితమంగళం॥ ॥రామ॥

కౌసలేయాయ మందహాసదాసపోషణాయ
వాసవాదివినుతస-ద్వరద మంగళం॥ ॥రామ॥

చారుకుంకుమోపేత-చందనానుచర్చితాయ
హారకటకశోభితాయ-భూరిమంగళం ॥ ॥రామ॥

లలితరత్నకుండలాయ-తులసీవనమాలికాయ
జలజసదృశ దేహాయ-చారుమంగళం॥ ॥రామ॥

దేవకీపుత్రాయ-దేవదేవోత్తమాయ
చావజాతగురువరాయ-భవ్యమంగళం॥ ॥రామ॥

పుండరీకాక్షాయ-పూర్ణచంద్రాననాయ
అండజాతవాహనాయ-అతులమంగళం॥ ॥రామ॥

విమలరూపాయ వివిధ-వేదాంతవేద్యాయ
సుజనచిత్తకామితాయ-సుభగమంగళం ॥ ॥రామ॥

రామదాసమృదులహృదయ తామరసనివాసాయ
స్వామి భద్రగిరివరాయ-సర్వమంగళం॥ ॥రామ॥

2

జయమంగళం నిత్య శుభమంగళం

ధీరునకు వనధిగం-భీరునకు దుష్టసం
హారునకు ఘనమణీ-హారునకునూ
హారడిండీరనీహారహీరపటీర
తారాళి కీర్తి వి-స్తారునకునూ ॥ ॥జయమంగళం॥

మంగళము రామునకు-మహితగుణధామునకు
మంగళము క్షీరాబ్ధి-మందిరునకూ

మంగళము మునిబృంద-మానస నివాసునకును
మంగళము సర్వగుణ-మందిరునకూ ॥ ॥జయమంగళం॥

ఆద్యునకు బ్రహ్మాది-వేద్యునకు దుర్మనో
భేద్యునకు భవరుజా-వైద్యునకునూ
సద్యఃఫలప్రదున-కాద్యంతరహితునకు
విద్యావివేకజన-హృద్యునకునూ ॥ ॥జయమంగళం॥

జైత్రునకు సౌమిత్రి-మిత్రునకు భక్తివన
చైత్రులకు నవపద్మ నేత్రునకునూ
మిత్రవంశాబ్ధ-సన్మిత్రునకుసుర వినుత
పాత్రునకు జగదవన-సూత్రునకునూ ॥ ॥జయమంగళం॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/